# చిగురు మనసులు

* "రచన: వాలేకార్" *



అమావాస్యపు రోజుల్లో ఆషాడ మాసం కావడంచేత అకాశమంతా కారు మబ్బులు కమ్మి, వర్షం కుండపోతగా కురుస్తుంటే మేఘాలు సింహగర్జన చేస్తు ఫెడేల్ ఫెడేల్ మనే పిడిగుల శబ్దంతో కళ్ళకు జిగేల్‌మని మెరిచే మెరుపు వురుములతో, వీధులన్ని నీళ్లనిండి భయంకరంగా వుంది వూరు వూరంతా.

అలాంటి భయంకర ప్రదేశంలో ఏది ఏమైననూ తన కేమిపట్టనట్టు లైట్ల వెలుగులో అమావాస్యపు కాళరాత్రి కూడ పట్టపగలల్లె నిండు పౌర్ణమి వెలుగులా వెలిగిపోతున్నది. ఆ వూరి మోతుబరిగారి మూడంతస్తుల మేడ.

ఆ మేడలో ఆదమరచి డన్‌లప్ బెడ్‌పై తండ్రివడిలో వెచ్చగా ఒదిగి నిద్రపోతున్నది ఆరేళ్ళ పసిపాప గీత.

అదే ఇంటిలో పనిచేసే నరిసయ్య, కూతురు గౌరి పూరి గుడిసెలో వర్షపు చలిగాలిలో గడగడ వణుకుతూవుంటే దోమలకు పూరి గుడిసెలే పుట్టిల్లుగా స్థిరమై, తేనెటీగల్లా జివ్వమని వాలుతు గౌరి వంట్లోని రక్తానంతా పీలుస్తుంటే నల్లని మచ్చలతో కంది వుంది గౌరి ముఖమంతా.

త్రాగుడుకు అలవాటుపడ్డ నరసిగాడు, పని ముగియగానే బయటికొస్తే సారాకొట్టు సైతాన్! పిలిచినట్టు పిలువగానే అలవాటు పడ్డ ప్రాణం గనుక. బయట పిడుగులు పడ్డా లెక్కచేయకుండా సారాకొట్టు చేరుకునేవాడు అలా పీకల వరకు త్రాగిన నరసిగాడు భయంకర వర్షంలో తడుస్తూ తూలుతూ తృళ్లుతూ పాటలు పాడుతూ వస్తున్న నరసిగాణ్ని చూసి వూరి కుక్కలు గూడ వర్షానికి బయటికిరాక ఇళ్ళ కాంపౌండ్లనుండే బౌ. బౌ. మనసాగాయి.

కుక్కలు అరుస్తుంటే త్రాగిన మైకంలోని నరసిగాడికి దేవదాసు సినిమాలోని పాట పాడుతున్న నాగేశ్వర్రావ్ ప్రక్కనున్న కుక్క జ్ఞాపకం వచ్చి, తనుగూడ జగమే మాయ, బ్రతుకేమాయ, వేదాలలో సారమింతేనయా అని ఈల వేస్తు ఇల్లు చేరుకున్న నరసిగాడు జగమేమాయ అని తలుపు పై ఓ తాపు తన్నాడు. ఆ తాపుకు మూసుకున్న తడికెల తలుపు విరిగి ముక్కలైంది.

లోపల తడినేలపై చలికి వణుకుతూ కూర్చున్న గౌరి తండ్రిని చూసి భయంతో పైకిలేవగానే పుట్టి పైనున్న అన్నమంతా నేలపాలైంది.

ఆకలితోనున్న నరిసిగాడు, అన్నం కాస్త నేలపాలు కాగానే కళ్ళలో నిప్పులు చెరిగి మరింత రెచ్చిపోయి.

నియవ్వ! వున్న కాస్త కూడును నేలపాలు చేశావా? దరిద్రపుదడవ! పుట్టగానే దరిద్రాన్ని వెంటపెట్టుకొచ్చి పుట్టగానే తల్లిని పొట్టనపెట్టుకున్నావే! నీవు పుట్టి నా పాలిట కల్పవల్లియైన నా భార్యను నాకు కాకుండా చేశావే! నీవు పుట్టకపోయినా, నా దేవత నాకు మిగిలివుండేది. అంటూ తాగిన నిషా నిండిన మైకంతో గౌరిని చితక బాదాడు. ప్రతిరోజు ఏదో సాకుతో చీదరించుకుని గొడ్డును కొట్టినట్టు కొట్టడం నరిసిగాడికి అలవాటైపోయింది!

ఆ రోజు వళ్ళు తెలియని ఆవేశంతో కొట్టిన ఆదెబ్బలకు గౌరికి, వళ్ళంతా వాతలు తేలి రక్తమంతా గూడు కట్టుకుని చర్మమంతా కంది, వళ్ళంతా పోట్లతో రాత్రంతా ఏడ్చిన గౌరికి, వెంటనే జ్వరం తగిలింది!!!

"రాత్రంతా మత్తులో ఆదమరచి నిద్రపోయి. పగలు నిద్రలేచిన నరసిగాడు పాపా! పాపా!! అని పిలిచాడు"

రాత్రి ఎంత రాక్షసత్వంగా ప్రవర్తించినా తెల్లవారగానే అంతా మరచి, తల్లిలేని ఆ కూతుర్ని దగ్గరకు తీసుకుని ఆప్యాయత్వంగా ఒడిలో కూర్చోబెట్టుకొని తల నవరిస్తూ

రాత్రి తను చేసిన తప్పుకు తనే బాధపడేవాడు. తన్ను చూడగానే భయంతో నక్కుకోపోతున్న కూతుర్ని ఓదార్చి ధైర్యం చెప్పి నవ్విస్తుంటే పాపనవ్వగానే ఆ పాప నవ్వు చూసి, ఆనంధంగా పొంగి పోయేవాడు. అలాంటి నరసిగాడు. ఈ రోజు పాపా. పాప అని ఎంత పిలిచినా పక్కమీదనుండి లేవని గౌరిని చూసి. తల నిమురుతూ వంటిపై చేయి వేయగానే అబ్బా. అని మూలుగుతూ లేచిన గౌరి. వళ్ళంతా సల సల మని హీటర్‌లా కాలుతుంటే రక్తం ఎర్రగా కందిన చర్మంపై నల్లని వాతలు చూసిన నరసిగాడికి గుండెల్లో గునపంతో పొడిచినట్టు బాధపడ్డాడు.

జ్వరంలోనే కలవరిస్తున్న గౌరి భయంతో! నాన్నా! నన్ను కొట్టకునాన్న. ఇంకోసారి పగలగొట్టను నాన్న. నాకు భయమేస్తుంది నాన్న. అంటూ భయంతో నేలను కౌగలించుకుని. ఏడుస్తుంటే జీవంలేని ఆ కళ్ళనుండి నీరుకారుతుంటే నరసిగాడు ఇక ఆ మాటలు వినలేకపోయాడు.

ఆ పసిపాప అడిగే మాటలకు అన్యెం పుణ్యం ఎరగని ఆ లేత మనసుకు బాధ కలిగించానని. పేగులు అంటుకోపోయి. దుఃఖం నిండిన గుండెతో కూతురుపై జాలికలిగి తను ఎంతటి పొరపాటు చేశానో అని అప్పుడు తెలుసుకుని బోరుమని ఏడ్చాడు.

పాపః అలా అనకమ్మా!! మీ అమ్మ ఎక్కడుందని నంపేది మనల్ని నంటరివాళ్ళను చేసి మనమండి ఏనాడో దూరమై వెళ్ళిపోయిందమ్మా!

పాపా! తెలియక నిన్ను బాధపెట్టానమ్మా

ఇకమీద నిన్నెప్పుడూ కొట్టనుగా అంటున్న తండ్రిని చూసి చూడరాని విషజంతువును చూసినట్లు గట్టిగా కళ్ళ మూసుకుని ఇంకా గట్టిగా నేలను అంటుకోబోయింది గౌరి.

కూతురు పరిస్థితిని చూస్తున్న నరసయ్యకు ఎటూ తోచక కాళ్ళు చేతులు కట్టి పడేసినట్టై మరింత దగ్గరగా జరిగి. పాపను బ్రతిమాలసాగాడు.

WECO

✤ సెంట్రిఫ్యూగల్
✤ బెల్ట్ డ్రివన్ పంపులు
మరియు
విడి భాగములు

* చక్కని పరుగు.
* చిరకాల మన్నిక.
* ఖర్చులో తక్కువ.

*

మీ వ్యవసాయాభివృద్ధికి
మా పంపులను ఉపయోగించి
అధిక పంటలను
పండించండి.

*



: వివరములకు :

ఫోన్ :-82/206 P. P. రెసిడెన్సు :- 32510 & 32866

వీకో ఇండస్ట్రీస్

పీలమేడు కొయంబత్తూరు-641004

చూడు పాప! ఇకమీద నీకోసం బ్రతికేని. నా ప్రాణా లన్నీ నీపైన వున్నాయమ్మా! ఇకమీద తాగితే నీపై ఒట్టమ్మా! అంటున్న నరసిగాడి కళ్ళల్లో నీరునిండి చెంపల పైనుండి జారి గౌరి బుగ్గలపై పడగానే వెచ్చగా పడ్డ కన్నీటి బొట్టుకు, కళ్లుతెరిచిన గౌరి బేలగా బేలగా తండ్రి ముఖం చూసింది తండ్రి కళ్ళల్లో నిండిన నీరు చూడగానే తండ్రి ఏడుస్తున్నాడని తెలుసుకుని అర్థంకాక అమాయ కంగా తండ్రి మెడను కౌగలించుకుని ఏడ్వసాగింది.

నరసయ్య మామూలుగా పనులోకెళ్ళి సాయంత్రం ఇంటికిరాగానే ఓరగామున్న తలుపు తీస్తూ!

పాప. పాపా!! అని పిలిచాడు.

మామూలు పరిస్థితికి అలవాటుపడ్డ గౌరి సాయంత్రం కాగానే భయాన్ని అల్లుకునే ఆ పసిహృదయం ఆ రోజు గూడ భయంతో స్తంభాన్ని అంటిపెట్టుకునివున్న గౌరిని ముద్దుపెట్టుకుని భయపడ్డావా తల్లీ?

ఇక అలాంటి భయాలనేవి పెట్టుకోకమ్మా? ఇక మీదట తాగనని నీపై ఒట్టువేసి ప్రమాణం చేశానుగా అంటు ముద్దులతో ముంచుతున్న తండ్రిని చూసి తను చూస్తున్నది కలా? నిజమా!! అనుకొని మృదువైన మనసుకు నమ్మకం కుదరక మూఢనమ్మకంతో తన చేతిని తలనే గిల్లుకుని కల కాదు. నిజమేనని నిశ్చయం చేసుకున్నాక తండ్రి ఎంతో మారిపోయినందుకు ఆ చిన్నారి లేతమనసు ఎంతో సంతోషంతో సంబరపడింది! గౌరి పూర్తిగా కోలుకోగానే నరసిగాడు తన వెంట ఎజమాని ఇంటికి తీసుకెళ్ళాడు

గుమ్మంలో కాలుపెట్టిన గౌరి అంతపెద్ద ఇంట్లో ఎటూ దిక్కులు తెలియక దిక్కులు చూస్తు తండ్రి వేలు పట్టుకుని మెల్లిగా అడుగులేస్తు వెళుతుంటే ఎదురుగా తన ఈడుదే గీత కనబడగానే పాపా! అంటూ ముందుకెళ్ళింది! "కాని, గీత గౌరి పొట్టిగా చిరిగిన గౌను. మరి పొట్టి జెడ. సం రక్షణ లేక సరిగ్గా దువ్వని చిందరవందరగా వున్న తల జుట్టును చూసి, అసయ్యించుకుని "ఛి దూరంగా వెళ్లు." అని కసిరి గొట్టింది. ఆ మాటకు గౌరి మనసు ముడిపడి బేలగా తండ్రి దగ్గరకొచ్చింది.

గీత గౌరినన్న మాటకు నరసిగాడి మనసు చివుక్కు మంది కన్నతండ్రికి ఆవేశమొచ్చినా తన ఎజమాని కూతు రని ఊరకున్నాడు. కాని అప్పుడు గీతను మందలించడా నికి సమయం కాదని కోపాన్నంతా అణచి వేసుకున్న తన కూతురోనున్న లోపాన్ని తుడిచివేయాలని మనసులోనే అనుకొని మరసటిరోజు మంచి మంచి బట్టలతో సింగా రించి ముస్తాబు చేసిన కూతుర్ని చూచి తన దిష్టే తగులు తుందేమో అనేంత ముద్దులు నింపుతూ మురిసిపోయాడు. ఆ రోజు గూడ ఇంటికి తీసుకొచ్చిన గౌరిని చూసి దగ్గర కొచ్చింది గీత. పూర్తిగా మారిపోయి కళకళలాడుతూ సరస్వతిదేవిలావున్న గౌరి తనకంటే అందంగా వుండడం చూసి. పాప నాతో ఆడుకుంటావా? అని అడిగిన గీత మాటలకు మళ్ళి ఎక్కడ కసిరివేస్తుందోనని భయపడ్డ గౌరి. గీత ఆప్యాయత్యంగా మెడమీద చేయివేయగానే సంతో షంగా ఆటకు ఒప్పుకుంది.

అలా పరిచయమైన వాళ్ళ స్నేహం రోజురోజుకు పెరిగి నీడని బంధంలా ఆ రెండు అమాయక లేత హృద యాలు అతుకులా పెనవేసుకున్నాయి. పెరుగుతున్న వయ

మీ...
మనోల్లాసమునకు




మెర్రి బనియన్లనే
ధరించండి.
ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.
వివరాలకు:
MERRY KNITTING CO
TIRUPUR - 638604

మతో పాటు వాళ్ళ మనసులు గూడ లతలా పెనవేసుకుని పెరుగుతూ ప్రాణ స్నేహితులుగా ఒక కంచలో తింటు ఒకే మంచంపై పడుకుంటూ నిమిషమైన విడిచి వుండ కుండా కలిసి మెలిసి ఆడుకునేవారిని చూసేకొద్దీ నరసిగాడికి ఆనందంతో మనసు నిండుకుండలా తొణకిసలాడుతుంటే "గీత నాన్న" సీతారామయ్యకు మాత్రం గౌరి ఇల్లంతా తిరుగుతూ బెడ్లపై సోఫాలపై పడుకుని లేస్తూవుంటే మనసులో ఏదో వెలి కనిపించేది. కాని గీతకు బాగ కాల క్షేపం అవుతూ వుండడంవల్ల గీత ముఖంచూసి వూర కుండే వాడు.

ఆ రోజు పిల్లలిద్దరు ఆడుకునే ఆటల్లో దేవుడి విగ్రహం ఒకటి గౌరి చేతినుండి జారి క్రిందపడి ముక్కలై పోయింది.

అప్పుడే బయటనుండి వచ్చిన సీతారామయ్య పగిలిన ఆ విగ్రహం చూడగానే గుండె పగినట్లైంది. ఆ విగ్రహం తన పెళ్ళయిన కొత్తల్లో మొదటిసారిగా తన భార్యకొన్నది. ఆ బొమ్మను చూపినప్పుడంతా సీతయ్యకు తన భార్యమాటలు చేష్టలు జ్ఞాపకం వచ్చి, కొన్ని క్షణాలు భార్య ముఖం కళ్ళ ముందు కళకళలాడుతూ కనిపించగానే కాసేపు వూహా లోకాల్లో విహరించి ఆనందపడే అతడికి భార్యకు ఇష్టమైన ఆ విగ్రహము ముక్కలుగా కనబడగానే వంటిపై జర్రులు తేళ్ల ప్రాకినట్లయి కోపంతో గౌరిని ఈడ్చి రాస్కెల్, నడు ముందు బయటికి-

తల్లిలేని పిల్లగదా పాపం పోనీలెమ్మంటే నీవు చేసే పనులు ఇనా!

ఇన్ని రోజులు ఈ విగ్రహం చూసే గతించిపోయిన నా భార్యను చూసి జీవించేవాణ్ని!

నాకు మనశ్శాంతి కాస్త లేకుండా చేశావే.

మెట్లపై వుండవలసిన నిన్ను మేడ ఎక్కిస్తే ఇలాగే వుంటాయి. నడు ముందు అంటూ గౌరిని బరబరా ఈడుస్తున్న తండ్రిని గీత కాళ్ళను పెనవేసి నాన్న. గౌరిని తంపివేయకు నాన్న. నాకు గౌరి కావాలి నేను గౌరితోనే ఆడుకుంటాను. గౌరిని వదిలివేయండి నాన్న. అని ఎంత కాళ్ళా వేళ్ళా పడ్డా. గీత మాటల్ని లెక్కచేయని సీతారామయ్య గౌరిని బాయటకు త్రోశాడు.

పనుల్లో వున్న నరసిగాడు సీతారామయ్య కేకలకు గీత మాటలకు పనివదలి బయటకొచ్చి. గౌరి దీనస్థితిని చూసి యజమానిపై కోపమొచ్చినా ఏమీ చేయలేని స్థితిలో వుండి పోయి యజమాని లోపలికెళ్ళగానే కూతుర్ని కౌగలించుకుని తల్లిలేని ఆ బిడ్డను చూసి బాధపడడం తప్ప మరేమీ చేయలేకపోయాడు. గౌరి బిక్కముఖమేసుకుని ఎక్కి ఎక్కి ఏడుస్తుంటే ఆ కన్న తండ్రి హృదయం తరుక్కుపోయింది.

మరునటిరోజు గీత గౌరి రాకపోవడం చూసి. ఆ మచ్చ ఎరుగని పసి మనసు ఎంతో నొచ్చుకుంది.

రోజూ ఎంతో ప్రేమగా కలిసి మెలిసి ఆడుతూ ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకుని అలవాటుపడ్డ జంట హృదయాలు. ఈ రోజు విడివిడిగా వుండాలంటే ఇద్దరి మనసులు కలతచెందాయి.

గౌరి లేని గీతకి రోజు తనొక్కటే కూర్చుని అన్నం


సొరియాసిస్ (పొడల) చర్మవ్యాధికి
అత్యుత్తమమైన ఆయుర్వేదౌషధములు



మానవునికి ఏర్పడే 18 విధములైన చర్మ రోగములలో 'సొరియాసిస్' అనే పొడ చర్మ రోగము అతి భయంకరమైనది. ఈ భయంకరమైన వ్యాధికిమా 'సొరియాసిస్' ఔషధములను ఉపయోగించి మీ వ్యాధిని తీర్చుకో కోరుతున్నాము.

సొరియా నివారిణి నెం. 1......రూ. 12.00
సొరియా నివారిణి నెం. 2......రూ. 12.00.
సొరియా నివారిణి ములాము ......రూ. 9.00.
,, (పై పూతకు) చిన్నసైజు ...రూ. 5.00.
వివరములకు 25 పై. స్టాంపుతో వ్రాయండి.
శ్రీ కె. యన్. పండిట్, ఆర్. యం. పి.,
వీరరత్న ఫార్మసి,
గ్రైన్ బజార్, బెంగుళూరు-2.

తినాలంటే మనసు ఒంటరి తనాన్ని ఒప్పక అన్నంగూడ నగించక అలాగే వుండిపోయింది.

గీత అన్నం తినక, నిద్రపోక ముఖమంతా మాచి, ఓ మాదిరిగా వుండడం చూసిన సీతారామయ్య మనసు చివుక్కు-మంది. తన గారాల ముద్దులకూతురు నిద్రాహారాలు మాని బెంగగా వుండడం చూసేకొద్దీ అతడి కన్న హృదయం కలవరపడసాగింది. ఎంత ప్రయత్నించి అన్నం తినిపించాలని చూచినా పలితం లేకపోయేది. ఒక వేళ నిద్రపోతే నిద్రలోనైనా మరచిపోతుందేమోనని నిద్రమాత్రలిచ్చినా ప్రయోజనం లేకపోయింది.

గీత మాత్రం గౌరి వుంటేనే అన్నం తింటాను గౌరి ప్రక్కనుంటేనే నిద్రపోతానని మంకు పట్టు పట్టింది.

సీతారామయ్యకు ఎటూ తోచక ఎంత ప్రయత్నించినా లాభం లేదనుకుని పని చేస్తున్న నరసిగాడి దగ్గరకొచ్చి. నరసయ్యా! పాప గౌరి లేనిదే అన్నం తినక, నిద్రపోక గౌరికోసం బెంగ పెట్టుకుంది. వెంటనే వెళ్ళి గౌరిని తీసుకురా, అని అధికారపూర్వితంగా ఆజ్ఞాపించిన మాటకు నరసయ్య జరిగినదాన్ని తలచుకుని గౌరిని తీసుకురావడానికి ఇష్టం లేకపోయినా తను వాళ్ళ డబ్బుతో బ్రతికే మనిషి వాళ్ళ డబ్బులకు మనలాంటి పేద బ్రతుకులు వాళ్ళకు బానిసలు వాళ్ళ డబ్బులకు మనం వారికి అమ్ముడు పోయిన వాళ్ళ చేతిలో ఆట బొమ్మలం.

వాళ్ళ పాప ఆడుకునేందుకు నా పాపను ఆట బొమ్మగా ఇచ్చేదా. అనుకుని చేసేదిలేక అభిమానాన్ని చంపుకుని గౌరిని తీసుకొచ్చాడు.

గౌరికూడా గీతకోసం బెంగపెట్టుకు వుండడంచేత ఇద్దరి మనసులు ఆనంద డోలికల్లో పులకరించి చెప్పలేనంత సంతోషంతో ఒకర్నొకరు ఆప్యాయిత్యంగా కౌగలించుకున్నారు!!!

* * *

ఆ రోజు గీత పుట్టినరోజు పండగ కావడంచేత ఇద్దరూ మల్లెచెట్టు పొదువు క్రింద ఆడుకుంటూ గీత వాళ్ళ నాన్న




♦ ఎలెక్ట్రిక్ మోటార్లు
♦ కాఫీ గింజలను రోస్ట్ చేసే యంత్రములు.
♦ కాఫీ గింజలను రుబ్బే యంత్రములు.
♦ నానబెట్టబడ్డ ఆహార ధాన్యాలను రుబ్బే యంత్రములు.
♦ చికరి మిక్సింగ్ మెషిన్స్.

ఈ యంత్రములన్నీ తయారుచేస్తున్నాము. మీకు కావలసినవాటికి ఆర్డరు ఇస్తే వెంటనే పంపగలము.

ఆంధ్రప్రదేశంలోని ఏజన్సీ షరతులకు దరఖాస్తులు కోరబడుచున్నాము.

: వివరములకు :

Phone: 22430

JOTHI ENGINEERING WORKS

165, PATEL ROAD : : COIMBATORE-641009

తెచ్చిన కొత్త నెక్లెస్ తీసి గౌరి. ఈ నెక్లెస్ ఎంతబాగుందో చూడు అని గౌరి మెడలో వేసింది. వాళ్ళు ఆడుకునే ఆట మోజులో పడి గౌరి మెడలోని నెక్లెస్ సంగతే మరచిపోయి నెక్లెస్ కాస్త గౌరి మెడలోనే వుండిపోయింది.

ఆటలోనే సాయంకాలం కావడంచేత ఆట చాలించిన గౌరి వాళ్ళ నాన్న దగ్గరకొచ్చి, తండ్రివెంట యింటికి బయలుదేరింది.

అంతవరకు కూతురి మెడలోని నెక్లెస్ చూడని నరసిగాడు గడప దాటుతుంటే గౌరి మెడలో నెక్లెస్ కనబడి ఆశ్చర్యపోతూ, "గౌరీ! ఈ నెక్లెస్ గీత దగ్గరది. నీకెలా వచ్చిందమ్మా? వేరే పరాయివాళ్ళ వస్తువులు తీసుకోవడం తప్పుకదూ!! అని గౌరిని మందలించి, నెక్లెస్ తీసుకెళ్ళి గీత మెడలో వేస్తూ, చూడమ్మా గీతా! నీ వస్తువులు ఇలాంటివి. ఇంకొకరికి ఇవ్వవచ్చా? వస్తువులు పోతే ఇంకే మైనా వుందా!! అంటూ నెక్లెస్‌కడుతూ మాటల్లో వుంటుండ గానే అప్పుడే మేడమెట్లు దిగుతున్న సీతారామయ్య ఆ దృశ్యం చూసి నరసిగాడి మాటలు వినబడకపోవడంచేత తన కూతురి మెడలోని నెక్లెస్ కాజేస్తున్నాడని అర్ధం చేసుకుని నరసయ్యా...అని పిలిచిన ఆ పిలుపుకు ఇల్లు దద్దరిల్లిందా అన్నట్టయి కొరడాదెబ్బ తిన్నవాడిలా వెనుదిరిగి చూచాడు నరసిగాడు.

నరసయ్యా. నీవేదో మంచివాడివని నమ్మినందుకు నీవు తెలిపే కృతజ్ఞత ఇదేనా? కనకపు సింహాసనంపై శునకమును కూర్చోపెట్టినట్టు ఎంత మంచిగా సొంతవానిలా చూసుకుంటూ వున్నందుకు మంచి గుణపాఠం నేర్పావు పసిదాని మెడలోని నెక్లెస్ కాజేయడానికి సిగ్గులేదు. నీవేదో పెద్దమనిషివనుకున్నాను గాని, నీ బుద్ధింతటి గడ్డి తింటుందనుకోలేదు. ఇంకానయం సమయానికి రాబట్టే సరిపోయింది. ఇలాగే ప్రతిరోజు నా కళ్ళు కప్పి ఇంకెన్ని దొంగలించుకెళుతున్నావో, నీలాంటి నమ్మక ద్రోహుల్ని ఇంట్లో వుంచే దేండరే. గెటావుట్ అన్నాడు. ఏదో చెప్ప బోయిన నరసిగాడి మాటలు వినిపించుకోకుండ నరసయ్యా. నీవెం చెప్పినా నే వినదలుచుకోలేదు. నా కళ్ళతోనేచూసిన సత్యాన్ని అసత్యం చేయలేవు. ఫస్ట్ గెటావుట్ అన్న మాటలకు-

అభిమానవంతుడైన నరసిగాడు ఆవేశంతో బయటికెళ్ళి పోయాడు.

పసివాళ్ళు అల్లుకుంటున్న ఆశలు తెగుతూవుంటే రోజులు గడిచేకొద్ది గౌరి, గీత వాళ్ళ మనసులు గాయపడి బాధపడ సాగాయి. అటు గౌరి, ఇటు గీత ఇద్దరూ బెంగతో చిన్న బోయిన ముఖాలతో అందవికారంగా తయారయ్యేవారు.

గీతరోజురోజుకు గౌరి గౌరీ అని నిద్రలో కలవరిస్తూ గౌరీ ఒక్కసారి రావా? లేకపోతే నన్నే మీ ఇంటికి తీసుకెళ్ళవూ? గౌరి నిన్ను వదిలి వుండలేను గౌరి. అని ఎప్పుడూ గౌరి గౌరీ అని కలవరిస్తూ అన్నం తినక నిద్ర పోక గౌరిపై బెంగతో చిక్కి శల్యమై మంచం పట్టింది గీత.

సీతారామయ్య! కూతురు పడే వేదన బాధ చూసేకొద్దీ ఆ తండ్రి హృదయం కరుణజాలితో కరిగి కరుగుతూ ఎటూ తోచక కాలుకాలిన పిల్లిలా తిరగసాగాడు.

పెద్ద పెద్ద వైద్యుల్ని తీసుకొచ్చి ఎంత వైద్యం చేయించినా డబ్బుపోయి లాభం లేకపోయింది.

ఆ రోజు గీతను పరీక్షించిన డాక్టర్ సీతారామయ్యను పక్కకు పిలిచి, చూడండి. పాపవంట్లో ఎలాంటి జబ్బూ లేదు. పాప మనసు దేనికోసమో బెంగ పెట్టుకున్నట్టుంది. మనోవ్యాధికి మందంటూ ఏదీలేదు. పాప మనసులో బెంగేమిటో కనుక్కొని పాప ఆశ ఏదో నెరవేర్చుస్తే తప్ప, పాప కోలుకోవడమంటూ కష్టం అన్న డాక్టర్ మాటలకు సీతారామయ్య గుండెపగిలినంత పనై కాళ్ళూ చేతులు వణక సాగాయి.

పాప గౌరిని చూడాలని బెంగతో మంచం పట్టిందని తెలుసు. ఈ సమయంలో గౌరిని తెచ్చి చూపించకపోతే తన ఒక్కగానొక్క గారాల కూతురు తనకు కాకుండా పోతుందనే భయంతో డబున్నవాడిననే అహంకారాన్ని వదలి అభిమానాన్ని చంపుకుని, నరసిగాడి గుడిసెకొచ్చాడు. అక్కడ గౌరి పరిస్థితిగూడ అదే పరిస్థితిలో వుండడంచేత నరసిగాడు గూడ బాధతో చేతనైనంత వరకు పెద్ద పెద్ద డాక్టర్ల దగ్గరకు తిరిగి తిరిగి వేసారిపోయిన నరసిగాణ్ని చూసిన సీతారామయ్య నరసిగాడి చేతులు పట్టుకుని, నరసయ్యా, నన్ను క్షమించు. జరిగిందేదో జరిగిపోయింది. నిన్ను చాలా బాధపెట్టాను. అంతా మరచిపో. ఇప్పుడు నా కూతురు ప్రాణాలు నీ చేతిలోవున్నాయి. గౌరిని చూడందే గీత బ్రతకదు. నా ఒక్కగానొక్క కూతుర్ని నాకు కాకుండా చేయకు. గీత కూడా అన్నెం పుణ్యం ఎరుగని నీ కూతురు లాంటిది. ఆ చిగురించే మొక్కను తృంచివేయకు. గీత ప్రాణాన్ని కాపాడు. నరసయ్యా. నీ కాళ్ళు పట్టుకుంటాను. నన్ను పుత్రిశోకంలో ముంచకు అంటూ బ్రతిమాలుతున్న సీతారామయ్య మాటలకు కన్న తండ్రి మనసు రోధించి బాధ తెలిసిన నరసిగాడి మనసు కరుణతో నిండి, మనసు కరిగి, బాబుగారూ అంతమాటన కండి బాబుగారు. గీత మీకెంతో నాకూ అంతే. మీకూతర్లా నా కూతురు గూడ గీతపై బెంగతో మంచం పట్టింది.




## "మాంగల్య భాగ్యం"

భారత స్త్రీకి మాంగల్యం పవిత్రమైనది. ఆ భాగ్యాన్ని నోచుకొన్న స్త్రీ భారతలోక పవిత్రమూర్తి - ఉత్తమ ఇల్లాలు అని చెప్పవచ్చు. మాంగల్యభాగ్యానికున్న విలువను వివరించి చెప్పే అత్యుత్తమ చిత్రంగా 'మాంగల్య భాగ్యం' రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్ పతాకం క్రింద రూపొందుతోంది.

ప్రముఖ హాస్య నటుడు బి. పద్మనాభంగారి కుమారుడు బి. మురళి ఈ చిత్రానికి నిర్మాత.

పద్మనాభంగారి దర్శకత్వంలో ప్రతి స్త్రీ హృదయాన్ని ఆకట్టుకునేలా ఉత్తమ పంథాలో ముస్తాబవుతోన్న ఈ చిత్రంలో పద్మశ్రీ భానుమతి, జయంతి, శుభ, నిర్మల, రమాప్రభ, వెన్నిరాడై నిర్మల, విజయబాల, జయవిజయ, జగ్గయ్య, శ్రీధర్, చంద్రమోహన్, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, ఎ. ఎల్. నారాయణ, గణేశ్, హనుమంతరావు ప్రభృతులు నటిస్తున్నారు.

చక్కని ఫామిలీ సెంటిమెంటల్ కథాగమనం గల ఈ చిత్రానికి కె. అప్పలాచార్య సంభాషణలు లిఖించారు. అనంతరామ్ కళ, కృష్ణ, కెమెరా, ఆర్. సురేంద్రనాథరెడ్డి కూర్పు. బి. హనుమంతరావు-జి. రంగనాథరెడ్డి సహకార దర్శకత్వం ప్రతిభావంతంగా నిర్వహిస్తున్నారు. ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ కె. వి. రమణ. స్క్రీన్ ప్లే, దర్శకత్వం పద్మనాభం.

షెడ్యూలు ప్రకారంగా ఈ చిత్రాన్ని జూన్ నెలాఖరుకల్లా పూర్తిచేసి, అన్ని అలంకరణలతో ఆగస్టు మాసంలో అశేష ఆంధ్ర ప్రజలకు అందజేయాలని నిర్మాత శ్రీ బి. మురళి సంకల్పించారు. ప్రెస్ రిలేషన్స్ శ్రీ కృష్ణ.

* * *

## "అనగనగా ఒక తండ్రి"

ప్రతి తండ్రీ తన కొడుకుల్ని ప్రేమతో పెంచుతాడు. తండ్రి ఆస్తిలో కొడుకులకు హక్కు కూడా వుంది. కాని తండ్రియెడల కొడుకులకు వున్న బాధ్యత లేమిటి?

నేటి తండ్రీ కొడుకులకు చక్కని సందేశాన్ని అందించే కమనీయమైన కథాగమనంగల చిత్రంగా "అనగనగా ఒక తండ్రి" లావణ్య పిక్చర్స్ పతాకం క్రింద మనోహరంగా రూపొందింపబడింది.

సి. యస్. రావు. దర్శకత్వంలో జనాకర్షణీయంగా తయారైన ఈ చిత్రంలో కృష్ణంరాజు, గుమ్మడి, సి. నాగభూషణం, రాజబాబు, అల్లు రామలింగయ్య, గిరిబాబు, బాలకృష్ణ, సీతారాం, సాక్షిరంగారావు, మిక్కిలినేని, సావిత్రి, భారతి, సూర్యకాంతం, విజయలలిత, రమాప్రభ, రోజారమణి, పుష్పకుమారి మున్నగు నటీనటులతో పాటు వి. శి. నాగయ్య, సత్యనారాయణ అతిథులుగా నటించారు.

కడుపుబ్బ నవ్వించే హాస్యంతో, హృదయాన్ని కదిలించే సన్నివేశాలతో ఉత్తమ పంథాలో నిర్మింపబడిన యీ సరికొత్త సాంఘిక చిత్రాన్ని విజయా కంబైన్స్ వారు ఆంధ్రలోనూ, జయలక్ష్మి పిక్చర్స్ వారు సీడెడ్ లోనూ, సుధాచిత్ర వారు మైసూరులోనూ త్వరలో విడుదల చేయదలిచారు. దాసం గోపాలకృష్ణ మాటలు వ్రాశారు. సి. నారాయణరెడ్డి, దాశరథి, వీటూరి, ఆరుద్ర గారలు లిఖించిన నాలుగు పాటలకు, రెండు పద్యాలకు-చక్రవర్తి తన సంగీత సామర్థ్యంలో మధురమైన బాణీలు పొందగాను!

---

ఇద్దరు పసివారు తల్లిలేని పిల్లలే మనం ఇద్దరమూ ఆ పిల్లల తండ్రులమే. బాబుగారు పరిస్థితులు విషమించి చేయిజారక ముందే జాగ్రత్తపడాలి. తరువాత చేతులు కాలాక ఆకులు పట్టుకున్న ప్రయోజనం లేదు.

ఇప్పటికే చాలా ఆలస్యం చేశాము ముందు నడవండి బాబుగారు. అని గౌరిని మెడపై పడుకోబెట్టుకుని బయలుదేరాడు నరసిగాడు.

"గౌరివి గీత బెడ్ పైనే పడుకోబెట్టి"

పాప. ఎవరొచ్చారో చూడమ్మా! అన్న మాటలకు పసివారిద్దరూ ఒకేసారి కళ్లు తెరచిచూస్తే, తమకు కావలసిన వస్తువు దొరికినట్టు. ఎవరికోసమైతే అన్నం నీళ్లు లేక మంచం పట్టారో వారే అనుకోకుండా ప్రక్కనే వుండడం చూసి. ఆనందంతో మాటలురాక. అలాగే కౌగలించుకుని ఆనందంతో వుక్కిరిబిక్కిరవుతూ లతలా పెనవేసుకుని వుండిపోయారు ఆ ఇద్దరు పసివారు. ఆ రెండు పసిమనసుల అనురాగం అభిమానం చూసి ఆనందబాష్పాలు రాల్చాయి ఆ రెండు కన్న తండ్రుల హృదయాలు.